విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 18, నవంబర్-2025 4 పేజీలు

అతివేగం ప్రాణం తీసింది: బైక్ బోల్తా ఒకరు మృతి

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు హైవేపై సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రగతి నగర్ పొదలకూరు రోడ్డు నెల్లూరు ఎస్కె సుహెల్ తండ్రి రహంతుల్లా అతివేగం ఒకరి ప్రాణమును తీసింది. మనుబోలు మండలంలోని వీరంపల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటర్ సైకిల్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఒకరు మృతి చెందారు. ఓ వ్యక్తి నెల్లూరు నుంచి మోటార్ సైకిల్ పై గూడెం వైపు అతివేగంగా వెళుతుండగా అదుపుతప్పి నెల్లూరు వెళ్లే మార్గంలో వస్తున్న కంటైనర్ ను ఢీకొని అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఎస్ఐ శివ రాకేష్ సంఘటన చేరుకొని కేసు నమోదు పరిస్థితి దర్యాప్తు చేస్తున్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు :సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

-సేద్యం చేసే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు...

-వైసీపీ హయాంలో మాదిరిగా వేధింపు లుండవ్...

-చీమకు కూడా హాని చేయబోం...

విశాలాంధ్ర- పొదలకూరు : రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ప్రజోపయోగ పనుల విషయంలో రాజకీయాలకు తావే లేదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పొదలకూరు మండలం నల్లపాళెంలో సోమిరెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి యూరియా కోసం జైలు కెళ్లాల్సిన అవసరం లేదని ఆయన చేసిన పాపాలు చాలా ఉన్నాయన్నారు. ఇప్పటికే కొన్ని పాపాలకు జైలుకు కూడా పోయి వచ్చాడని పేర్కొన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత తమదన్నారు. ఇప్పటికే అన్ని కాలువలకు నీరు కూడా విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఒక టీఎంసీకి కచ్చితంగా 10 వేల ఎకరాలకు తగ్గకుండా పంట పండించే బాధ్యత అధికారులపైన ఉందని అందుకు రైతులు సహకరించాలని సూచించారు. సేద్యం చేసే ప్రతి రైతుకు యూరియా అందేలా ముందస్తుగానే కార్డులు అందిస్తున్నామని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎకరాకు 3 యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఎరువుల కొరత జాతీయ స్థాయి సమస్య అని అది సర్వేపల్లికో, నెల్లూరుకో పరిమితం కాలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలకు యూరియా అందకుండా వేధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. టీడీపీ సానుభూతి పరుల భూముల రికార్డులను ఇష్టారాజ్యంగా మార్చేశారని, ఇప్పుడేమో నిత్యం నన్ను, చంద్రబాబు నాయుడిని, ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని కాకాణిని ఉద్దేశించి అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న మంచి కాకాణి తో పాటు వాళ్ల పార్టీకీ కనిపించడం లేదన్నారు. యూరియా విషయంలో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఎక్కడా రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకుంటామని చెప్పారు. రైతులకు ఉపయోగపడే డొంక రోడ్లు, లింక్ రోడ్ల విషయంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే పలు రోడ్లకు నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రజోపయోగ పనుల విషయంలో రాజకీయాలకు తావే లేదని, చీమకు కూడా హాని తలపెట్టే మనస్తత్వం తమది కాదన్నారు. గోవర్ధన్ రెడ్డి మాదిరిగా అమాయకులను జైళ్లకు పంపలేదని, నల్లపాళెంలో సురేష్ రెడ్డి పొలాల్లో పైపులను ధ్వంసం చేయించినట్లు తామెక్కడా చేయడం లేదన్నారు. కాకాణి మాదిరిగా అమాయకులను వేధించమని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఆయన వెంట పొదలకూరు మండల టిడిపి అధ్యక్షుడు తలచిరు మస్తాన్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పార్లపల్లి మోహన్ సురేష్ రెడ్డి, పార్లపల్లి రమేష్ రెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, బాలిరెడ్డి హనుమారెడ్డి, కండే మస్తానయ్య, అడపాల సుధాకర్ రెడ్డి, పల్లారపు కృష్ణ, దేగా యశ్వంత్ రెడ్డి, ఆదాల మురళీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొలెరో బోల్తా పడి ఇరువురి మృతి

ఐదుగురికి తీవ్ర గాయాలు..విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : నెల్లూరు జిల్లా కావలి నియోజక వర్గం అల్లూరు మండలం సింగపేట వద్ద బొలెరో వాహనం తిరగబడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. మృతులు కావలి రూరల్ మండలం బట్లదిన్నె గ్రామానికి చెందిన ఉప్పాల శీనయ్య, బండ్ల ప్రసాద్ గా గుర్తించారు. వీరంతా ఇంటి స్లాబు పనులకు గోగులపల్లి వెళుతుండగా మార్గ మధ్యలో బొలెరో యాక్సిల్ విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను అల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు లోని ప్రైవేట్ హాస్పిటల్స్ కు తరలించారు. మృత దేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం అల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. అల్లూరు ఎస్సై శ్రీనివాసులు రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

- బాధిత కుటుంబాలకు పరామర్శ

బొలెరో వాహనం తిరగబడి ఇద్దరు అక్కడికక్కడే మృతిచెంది మరో ఐదుగురికి తీవ్ర గాయాలు కావడం పట్ల కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోమవారం హుటాహుటిన అల్లూరు లోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. మార్చురి లోని మృతదేహాలను పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తీవ్రంగా గాయపడి నెల్లూరు లోని వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం

2 లో

హాస్టల్లో వసతులను మెరుగుపరచండి



విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : సంక్షేమ హాస్టల్లో మెరుగైన వసతులను కల్పించాలని, జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడారు. బీసీ హాస్టల్స్, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలోని, విద్యార్థులకు సౌకర్యాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుభ్రతలో లోపాలు ఉన్నాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు అందుబాటులో మెడికల్ సిబ్బందిని ఉంచాలని కోరారు. హాస్టల్లో వసతులు కరువయ్యాయని పలు పత్రికల్లో వచ్చిన వార్త కథనాలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు. ఆ కథనాలను చూసిన, ఆయన స్పందించి చర్యలు తీసుకుంటారని తెలిపారన్నారు.

22న ప్రజానాట్యమండలి నెల్లూరు జిల్లా మహాసభ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నెల్లూరు జిల్లా మహాసభ ఈనెల 22వ తేదీ శనివారం నెల్లూరులోని రామకోటయ్య భవన్లో జరుగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి తెలిపారు. నెల్లూరులోని రామకోటయ్య భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళ కళ కోసం కాదు ప్రజల కోసం అనే ఆశయంతో ఏర్పడ్డ ప్రజానాట్యమండలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కళ రూపంలో ప్రజలకు వివరిస్తూ చేస్తున్న పోరాటంలో భాగంగా ప్రజానాట్యమండలి యొక్క ధ్యేయమని అన్నారు అటువంటి ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు నెల్లూరు రామకోటయ్య భవన్లో జరుగుతున్నాయని ఆ మహాసభలకు ప్రజా కళాకారులు పాల్గొని ఈ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రజలు అర్చమండలి జిల్లా కార్యదర్శి గుది విజయ కుమార్ ప్రజా గాయకుడు తళ్ళు సీనయ్యలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కళారూపంలో పాటల రూపంలో సామాన్య ప్రజలకు తెలియజేయాలనే లక్ష్యంతో ఏర్పడింది ఈ ప్రజా నాట్యం మండలి, ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ ప్రజానాట్యమండలి నెల్లూరు జిల్లా మహాసభలు ఈ నెల 22వ తేదీ నెల్లూరులోని సంతపేటలో గల రామకోటయ్య భవన్లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి చంద్ర నాయక్ చిన్నం పెంచలయ్యలు తోపాటు రాష్ట్ర నాయకులు రామకృష్ణ సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయిలు పాల్గొంటారు కనుక ప్రజా కళాకారులు డప్పు కళాకారులు వివిధ రంగాలలో నిష్ణాతులైన కళా రంగానికి చెందిన కళాకారులు అందరు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని

2 లో

అర్బన్ బ్యాంకులో సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సహకార రంగానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయటం హర్షనీయమని తద్వారా సహకార రంగాన్ని భారత దేశంలో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ఎంతో ఉన్నదని జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్రావు అన్నారు. సహకార వారోత్సవాలలో భాగంగా సోమవారం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో నిర్వహించిన సహకార వారోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ సభ్యులు సిబ్బంది పాలకమండలి కృషితో నెల్లూరు అర్బన్ బ్యాంకు 109వ సంవత్సరం లో నిర్విఘ్నంగా ఎటువంటి లోటుబాట్లు లేకుండా నిర్వహించటం చాలా అభినందనీయం అని అన్నారు ఈరోజు సహకార వారోత్సవాలలో దేశ వ్యాప్తంగా పండుగలా జరుపుకుంటున్నారని

2 లో

బొలెరో బోల్తా పడి ఇరువురి మృతి

(మొదటి పేజీ తరువాయి)
అందేలా చూడాలని ఆయా హాస్పిటల్ డాక్టర్స్ కు ఫోన్ లో సూచించారు.. మృతుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని, ప్రభుత్వం నుండి సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

22న ప్రజానాట్యమండలి నెల్లూరు జిల్లా మహాసభ

(మొదటి పేజీ తరువాయి)
ఈ మహాసభల సందర్భంగా 22వ తేదీ ఉదయం 10:30 గంటలకు నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి విగ్రహం వద్ద నుంచి ప్రదర్శనగా బయలుదేరి రామకోటయ్య భవన్ కు చేరుకోవడం జరుగుతుంది అనంతరం మహాసభ రామకోటయ్య భవన్లో జరుగుతుంది అని వారు తెలిపారు ఈ మహాసభల సందర్భంగా పలు ప్రజా కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు కూడా కలవని కనుక అన్ని రంగాల ప్రజలు అన్ని వర్గాల వారు ఈ మహాసభలలో పాల్గొనాలని వారు కోరారు.

అర్బన్ బ్యాంకులో సహకార వారోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా సహకార యూనివర్సిటీ కూడా ఏర్పడడం నిజంగా అభినందనీయమని ఏది ఏమైనా స్వాతంత్రానికి పూర్వమే ఏర్పడ్డ ది నెల్లూరు అర్బన్ బ్యాంకులో ఈరోజు సహకార వారోత్సవాలు జరుపుకోవడం నిజంగా అభినందనీయమని వెంకటేశ్వర రావు అన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన కరోనా అలాంటి విపత్కర పరిస్థితులలో కూడా బ్యాంకుని ఈ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా లాభా బాటలో లో ముందుకు నడపగలిగా అంటే అందుకు బ్యాంకు సభ్యులు సిబ్బంది కార్యవర్గం చేస్తున్న కృషి అని అన్నారు. ఏది ఏమైనా ఈరోజు సహకార రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొన్ని మార్పులు సరి కాదని ఏది ఏమైనా సహకార రంగాన్ని బలోపితం చేయాలనేటువంటి ముఖ్యంగా సభ్యులు ఖాతాదారులు శ్రేయసే ముఖ్యంగా వారి ఆలోచనలను సలహాలను తీసుకొని ముందుకు నడపడం మే అర్బన్ బ్యాంక్ యొక్క ధ్యేయమని 109 సంవత్సరాల నుండి అదే లక్ష్యంతో పనిచేస్తోందని అన్నారు. బ్యాంకు చేస్తున్న కృషిలో భాగంగానే 12% డివిడెంట్ లనుమాసభ్యులకు అందించగలిగామన్నారు. సహకార శాఖ అధికారి రవి, అర్బన్ బ్యాంక్ సీఈవో గుణశేఖర్, బ్యాంకు ఉపాధ్యక్షులు నల్లగండ్ల శ్రీనాథ్ డైరెక్టర్లు మజ్జిగ ప్రభాకర్ రెడ్డి, అక్రమణం నాగలక్ష్మి, కనుపర్తి శ్రీనివాసమూర్తి మన్యం జీవన్ శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర రావు లతో పాటు బ్యాంకు సిబ్బంది బ్యాంకు సభ్యులు ఖాతాదారులు పాల్గొన్నారు. తొలిత సహకార పతాకాన్ని ఎగురవేశారు. చివరిగా వేదయపాలెం బ్రాంచ్ ఇంచార్జ్ షఫీ వందన సమర్పణతో సభ ముగిసింది.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు దేశవ్యాప్తంగాజిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాను మంగళవారం ఉదయం 10:30 గంటలకు జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి పిలుపు నిచ్చారు.అన్ని శాఖల సభ్యులు, నజిల్లా సమితి, కార్యవర్గం అనుబంధ సంఘాల సభ్యులు, పాల్గొనాలని సూచించారు.

అవగాహనతోనే మూర్ఛవ్యాధి నియంత్రణ సాధ్యం :డాక్టర్ బాల ఖాసీమ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :మెదడు అనేది మానవ శరీరంలో అత్యంత క్లిష్టమైన అవయవం. ఇది మన ప్రతి కదలిక, ఆలోచన, భావోద్వేగానికి మూలం. అయితే, ఈ సంక్లిష్ట వ్యవస్థలో ఏర్పడేచిన్నపాటి అసమతౌల్యం కూడా జీవితాన్ని ప్రభావితం చేయవచ్చు. అటువంటి నాడీ సంబంధిత వ్యాధులలో ఒకటి మూర్ఛవ్యాధి. ఈ వ్యాధిపై సమాజంలో నెలకొన్న అపోహలను తొలగించి, సరైన అవగాహన పెంపొందించడం అవసరం. మూర్ఛ వ్యాధి అనేది మెదడులోని నాడీ కణాలలో (న్యూరాన్స్) ఏర్పడే అసాధారణమైన విద్యుత్ చర్యల వల్ల సంభవించే దీర్ఘకాలిక నాడీ వ్యాధి. సాధారణంగా, మెదడులోని కణాలు నియంత్రిత పద్ధతిలో విద్యుత్ సంకేతాలను పంపుతాయి. మూర్ఛ వచ్చినప్పుడు, ఈ విద్యుత్ చర్యలు అకస్మాత్తుగా, అనియంత్రితంగా మారిపోతాయి. దీని ఫలితంగా వ్యక్తిలో అనేక రకాల లక్షణాలు కనిపిస్తాయి, వీటిని 'మూర్ఛ' లేదా 'ఫిట్స్' అని అంటారు. మూర్ఛ లక్షణాలు మెదడులోని ఏ భాగం ప్రభావితమైందనే దానిపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా కనిపించే లక్షణాలుశరీర కండరాలు అకస్మాత్తుగా బిగుసుకు పోవడంలేదా తడుపులు చూపడం. తాత్కాలికంగా స్పృహ కోల్పోవడంతదేకంగా ఒకే వైపు చూడటం చిన్నపాటి కదలికలు లేదా అయోమయ స్థితి.కొన్నిసార్లు, ఇది కేవలం కొన్ని సెకన్ల పాటు మాత్రమే ఉండి, బయటి వారికి గుర్తించలేని విధంగా కూడా ఉండవచ్చు.మూర్ఛ అనేది భయపడాల్సిన వ్యాధి కాదు. ఆధునిక వైద్యం ద్వారా దీనిని చాలా వరకు సమర్థవంతంగానియంత్రించవచ్చు. అని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డా, డి. బాల ఖాసీమ్ తెలిపారు. ఈ వ్యాధికి సంబంధించి నెల్లూరు లోని మెడికేవర్ హాస్పిటల్ లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ వ్యాధిపై సమాజంలోఉన్నఅపోహలను ముందుగా తొలగించాలి. ఇది కేవలం ఒక రకమైన విద్యుత్ సంకేతాలపర్సనాలిజడ్ లోపం మాత్రమే. సకాలంలో, వ్యక్తిగతీకరించిన చికిత్స తీసుకుంటే, దాదాపు 70% మంది రోగులు మూర్ఛలు లేకుండా సాధారణ, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలరు. చికిత్సనుమధ్యలో ఆపకుండా, వైద్య పర్యవేక్షణలో ఉండటమే విజయానికి కీలకం."అని డాక్టర్ డి.బాలఖాసీమ్అన్నారు
ఔషధ చికిత్స: క్రమం తప్పకుండా న్యూరాలజిస్ట్ సూచించిన యాంటీ-ఎపిలెప్టిక్ డ్రగ్స్ (%ూజుణం%) వాడటం చికిత్సలో ప్రధాన భాగం.జీవనశైలి మార్పులు: క్రమబద్ధమైన నిద్ర, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, మద్యపానం,ధూమపానం మానడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చికి త్సకు తోడ్పడతాయి.వైద్య పర్యవేక్షణ: తరచుగా వైద్యు డిని సంప్రదించి, చికిత్సలో మార్పులు అవసరమైతే వాటిని పాటించడం ముఖ్యం.ఎపిలెప్సీపై ఉన్న అపోహలను వీడి, ఇది కేవలం ఒక నాడీ సంబంధిత ఆరోగ్య సమస్య మాత్రమేనని గుర్తించాలి. ఉన్న వ్యక్తులు కూడా ఆరోగ్యకర ఉత్పాదక జీవితాన్ని గడపవచ్చు.

రెడ్ క్రాస్ కాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి లక్ష విరాళం

విశాలాంధ్ర-కావలి : కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న కాన్సర్ నివారణ కేంద్రంకు కావలి మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గాదంశెట్టి మధుసూదనరావు ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఆయన తన కుమారుడు వెంకట సాయి సత్య శ్రీరాజ్ జన్మదినం సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ మాట్లాడుతూ, కావలిలో రెడ్ క్రాస్ నిర్మిస్తున్న కాన్సర్ నిర్ధారణ మరియు నివారణ కేంద్రంకు తమ ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు గాదంశెట్టి మధుసూదనరావు భూరి విరాళం అందించడం అభినందనీయం అని అన్నారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం నిర్మాణానికి ప్రముఖ ప్రవాస భారతీయుడు, కనమర్లపూడి కోటేశ్వరరావు 25 లక్షల విరాళం ఇవ్వగా, కాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి బచ్చు వీరాస్వామి 15 లక్షల విరాళం అందజేశారని, ప్రముఖ వైద్యులు డాక్టర్ మంచికంటి రామస్వామితో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు రెడ్ క్రాస్ కు విరాళాలు అందజేశారని అన్నారు. ధార్మిక, సేవా కార్యక్రమాలకు ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందు ఉంటారని, రెడ్ క్రాస్ కాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చి తగు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గాదంశెట్టి మధుసూదనరావు, వెంకట శైలజ దంపతులు రెడ్ క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావుకు విరాళం అందజేయగా, వారిని వారి కుమారుడు సత్యశ్రీరాజ్, చరిత దంపతులను రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా సత్యశ్రీరాజ్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ హరినారప రెడ్డి, సభ్యులు రొటేరియన్ ఏ రమేష్ రెడ్డి, ప్రముఖ రొటేరియన్లు నల్లూరి రవికుమార్, వెంకట సుబ్బయ్య, సురేష్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, నెల్లూరు రెడ్ క్రాస్ కాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ కలికి శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు



విశాలాంధ్ర- ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణం వెంకట్రావుపల్లి సమీపంలో మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో గతంలో నిర్మాణంలో ఉండి 12 ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న క్రీడా స్టేడియంని నిర్మించేందుకు ఇప్పుడు సుమారుగా రెండు కోట్ల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆత్మకూరు ప్రాంత క్రీడాకారులు, క్రీడా అభిమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరులోని హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు మునికుమార్, హైస్కూల్ విద్యార్థులు మంత్రివర్యులు ఆనం రామరామనారాయణ రెడ్డి స్టేడియం కి నిధులు మంజూరు చేసిన సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఇటీవల ఆత్మకూరు కేంద్రంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఆటల పోటీలు జరిగాయని ఇప్పుడు ఈ స్టేడియం పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టిన తర్వాత ఈ ప్రాంతంలో క్రీడాకారులు జాతీయ స్థాయి లో రాణించేందుకు ఉపయోగపడుతుందని వారు అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు వారి క్రీడా నైపుణ్యం వెలుగులోకి వచ్చేందుకు ఈ స్టేడియం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు.

న్యాయ విజ్ఞాన సదస్సు విజయవంతం

విశాలాంధ్ర-కందుకూరు : సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు నవంబర్ 17న నిర్వహిస్తున్న న్యాయ విజ్ఞాన సదస్సు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు మండల న్యాయ సేవా అధికార సంఘం వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల భవనంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగినది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు పోకూరి.కోటయ్య, ముప్పవరపు కిషోర్, యస్. కె. జమీర్ పాల్గొని మాట్లాడుతూ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 విధి విధానాలు గురించి వివరించారు. తల్లిదండ్రులతో పాటు సమాజంలో ఉన్న సీనియర్ సిటిజెన్సును గౌరవించడం పౌరులుగా మన బాధ్యత అని అన్నారు. వారికి జీవిత భద్రత కల్పించడం మెయింటెన్స్ తో పాటుగా వారి ఆస్తిని కాపాడుకునే హక్కు కలిగి ఉంటారని వివరించారు. పిల్లలు తల్లిదండ్రులు పట్ల సీనియర్ సిటిజన్స్ పట్ల సామాజిక బాధ్యత కలిగి సమాజంలో మెలగాలని సూచించారు. ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ గౌరవ అధ్యక్షులు రావులకొల్లు వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ అండ్ పెన్సనర్ల అధ్యక్షులు చిమ్మిరి నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరి ఇంటూరి. మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

26వ పొగాకు వేలం కేంద్రంలో రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కందుకూరు : పొగాకు పంట నియంత్రణ పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26 వ పొగాకు బోర్డ్ వేలం నిర్వహణ అధికారి వి. శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా వాతావరణ పరిస్థితులు ఉన్నాయి కారణంగా పొగాకు పండించే బ్రెజిల్, చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరం పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియచేశారు. అందువల్ల రైతులు ఎవ్వరూ అధిక ధరలకు బ్యారన్ లను, పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దుని తెలియజేశారు ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చునని మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుందని తెలియచేశారు. పొగాకులో పొటాసియం వినియోగం పెంచడం వల్ల కొంత హై గ్రేడు పొగాకు దిగుబడి సాధించవచ్చు అని పొగాకు మండేల మీద ఎక్కువ కాలం చెడిపోకుండా ఉండే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. రైతు సోదరులు పోగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలనికోరారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి అధికారి అశోక్ రాజ్ ఐటీసీ కంపెన్ ప్రతినిధి జి.వెంకటేష్ , జిపిఐ కంపెనీ ప్రతినిధి షేక్. రబ్బానీ రైతులు పాల్గొన్నారు.

జనగణనలో కులగణన చేపట్టాలి

విశాలాంధ్ర-కావలి : సామాజిక న్యాయం సమానత్వ సాధన ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్తంగా నవంబర్ 18న ఆందోళన చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు సిపిఐ నియోజకవర్గ మండల పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ కావలి నియోజక సహాయ కార్యదర్శి దమ్ము దర్గా బాబు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు

స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: స్థానిక గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల లో భాగంగా నాలుగవ రోజు నిర్వ హించిన కార్యక్రమంలో కవి మరి యు రచయిత అయినటువంటి గురజాడ వెంకట అప్పారావు రచిం చిన కన్యాశుల్కంముత్యాల సరాలు వంటి రచనలు ద్వారా సమాజానికి ఎంతో కృషి చేశారని కావునఅతన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థిని విద్యార్థులు ముందుకు పోవాలని ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానో పాధ్యాయులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఉద్దేశిం చి చెప్పడం జరిగినది ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ అధికారి ఏ అంజయ్య సహాయకుడు కే వెంకటే శ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

గొట్లపాలెం గిరిజన కాలనీలో పర్యటించిన బొబ్బేపల్లి

విశాలాంధ్ర -మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ గుమ్మి నేని వాణి భవాని నాయుడు సోమవారం మనుబోలు మండలంలో పర్యటించి గొట్లపాలెంని గిరిజన కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. గొట్లపాలెం గిరిజన కాలనీలో గిరిజన వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నిరుపయోగంగా ఉన్న రెండు హ్యాండ్ బోర్లను రిపేర్ చేపిస్తామన్నారు. అదేవిధంగా గిరిజనులందరూ కూడా ఈ నెలాఖరు లోపల సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు పీఎం స్వగృహకల్ప కింద ఇంటికి అప్లై చేసుకోవాలని తెలిపారు. స్థానికంగా మీకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయమని చెప్పడంతో అంగన్వాడీ బడికి వెళ్లే చిన్నపిల్లలు ఒకటిన్నర కిలోమీటర్ దాకా నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుంది అని చెప్పడం జరిగింది. ఆ సమస్యను కూడా స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పి వారికి హామీ ఇచ్చారు. దీంతోపాటు స్థానికంగా వారికి ఇంకేమైనా సమస్యలు ఉన్నా తెలియ జేయాలని, కూటమి ప్రభుత్వం పేదల కోసం గిరిజనుల కోసం ఎప్పుడూ కూడా అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తూ ఇటు నియోజకవర్గాన్ని అక్కడ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ప్రజలకు ఎప్పుడు కూడా అందుబాటులో ఉంటుందని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గండు ఆనంద్ ,సందూరు శ్రీహరి ,పొట్లూరు సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణం లోని పలు ఎరువుల దుకా ణాలను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం ఆకస్మి కంగా తనిఖీ చేసి నిబం ధనలు అతిక్రమించిన వ్యాపారస్తుల వద్ద 6.6 లక్షల విలువ గల వివిధ రకాల ఎరువుల అమ్మ కాలను నిలిపివేస్తూ నోటీసులు జారీ చేశారు. మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో 120 టన్నుల యూరియా నిల్వలు ఉన్నా యని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఇంకా అవ సరమైతే వెంటనే మార్క్ఫెడ్ ద్వారా ఎరువులను తెప్పిస్తామన్నారు. ఎరువుల వ్యాపారస్తులు ఎం ఆర్ పి కి మించు ఎరువులు అమ్ముతున్నారని తమ దృష్టి కి తెస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరిస్తాం: తాహసిల్దార్

విశాలాంధ్ర -మనుబోలు: గ్రీవెన్స్ లో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కారం చూపుతామని తాహసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు. సోమ వారం కొనుబోలు తాహసిల్దార్ కార్యాల యంలో గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి మీడియాతో మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చే అర్జీలను నిందిత కాలంలో పరిష్కరిస్తామని అన్నారు. రైతులు ప్రజలు ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉండే రెవెన్యూ సంస్థలను పరిష్కరించడమే లక్ష్యంగా తమ శాఖ ముందుకు వెళుతుందని అన్నారు. రెవెన్యూ పరంగా ఎక్కడ ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రీవెన్స్ డేకు ఎంపీడీవో జలజాక్షి, ఆర్డబ్ల్యూఎస్ ఈ నాయక్ ,ఎంఈఓ ఓబులు, హౌసింగ్ ఏఈ శరత్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ ఆదినారాయణమ్మ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీధి లైట్లను మరమ్మతులు చేపించిన సర్పంచ్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో వీధి లైట్లు మరమ్మతులకు గురికావడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకున్న సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి సోమవారం మరమ్మతులు గురైన వీధి లైట్లను సిబ్బంది చే మరమ్మతులు చేపించారు. అవసరం అయిన చోట కొత్త వీధిదీపాలు వేసినట్లు సర్పంచ్ అమరేశ్వరి తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచ్ అమరేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన ద్రుష్టి కి తీసుకొని వస్తే సమస్య ను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చింతలపూడి రవీంద్ర,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్, అనుమోలు సుబ్బారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నూకనపల్లిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

విశాలాంధ్ర-కలువాయి : విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో కలువాయి మండ లంలోని,నూకనపల్లి గ్రామంలో శ్రీ శివ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించడం, రోడ్లపై ఉన్న గుంటలను పుడవడం, స్కూల్ మరియు పంచాయతీ ఆఫీస్, వాటర్ ట్యాంక్, పరిసర ప్రాంతాలను, శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, గ్రామస్తులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచు సుంకు మౌనిక, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి.నరేంద్ర కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జనార్ధన్, అధ్యాపకులు, గ్రామస్తులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర- జల దంకి : గ్రంథాల యాలు విజ్ఞాన భాం డాగారాలని జలదంకి గ్రంథాలయాధికారిని విజయలక్ష్మి పేర్కొన్నారు. గ్రంథాలయాల వారోత్స వాల్లో భాగంగా సోమవారం మండలంలోని బ్రాహ్మణ కాక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీరాం ప్రసాద్, ఇన్చార్జి హెచ్ఎం త్రిపుర ఉపాధ్యాయులు విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గృహాలకు దరఖాస్తు :హౌసింగ్ ఏఈ అక్మల్

విశాలాంధ్ర-కలువాయి : గ్రామాలలోని అర్హత కలిగిన ప్రజలు నూతన గృహ నిర్మా ణానికి దరఖాస్తులు చేసుకోవా లని హౌసింగ్ ఏఈ అక్మల్ సోమవారం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఇంటికి దరఖాస్తు చేసుకున్న వారికి నెల రోజుల్లో మంజూరు అవుతుందని. ఈనెల 30వ తేదీలోగా ఆవాస్ ప్లస్ యాప్ లో నమోదు చేసుకోవాల్సిందిగా, దీనికి సంబంధించి ప్రతి గ్రామానికి ఒక అధికారిని నియమించినట్లు, మొదలైన వివరాలకు దగ్గరలోని సచివాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

పొలాన్ని అక్రమంగా దున్నుతున్నారు.... న్యాయం చేయండి

విశాలాంధ్ర-జలదంకి : తమ పొలాన్ని గోపన పాలెం గ్రామానికి చెందిన రామిరెడ్డి అనే వ్యక్తి అక్రమంగా దున్నుతున్నాడని అదే గ్రామానికి చెందిన మహిళలు గండు నారాయణమ్మ, శ్రావణి, సౌమ్యలు జలదంకి తాసిల్దార్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. గతంలోనూ రామిరెడ్డి ఇదే విధంగా చేస్తే తాము కోర్టుకు వెళ్ళామని, మధ్యంతర తీర్పు ఇచ్చారని, కోర్టులో పూర్తిస్థాయిలో ఎలాంటి తీర్పు రాకుండానే పొలం దున్నేందుకు సిద్ధమవుతున్నాడని ఆరోపించారు. తమ భర్త గండు వెంకారెడ్డి చనిపోయి ఇబ్బందుల్లో ఉంటే, ఇద్దరు ఆడపిల్లలను పెట్టుకుని జీవిస్తుంటే రామిరెడ్డి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని న్యాయం చేయాలంటూ తాసిల్దార్ను వేడుకున్నారు. తమ బంధువులతో కలిసి మహిళలు తాసిల్దార్ వద్ద తమ గోడును చెప్పుకున్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు :మండలం లోని మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారికి సోమవారం సిపిఎం నేతలు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సన్నకారు రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీ విత్తనాలు, పురుగు మందులు అందించాలని తెలిపారు. కౌలు రైతులను గుర్తించి రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలిపారు. రైతుకు అందుబాటులో యూరియా ఉంచాలని తెలిపారు.రైతుకు యూరియా దొరకత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవాలని తెలిపారు. రైతులకు అండగా సిపిఎం పార్టీ ఎప్పుడు పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బండి సౌరి, మారిబోయిన రాజా, ఇనమాల కొండయ్య, తన్నీరు ప్రభావతమ్మ, సంగారు వెంకటేశ్వర్లు, మరియు రైతులు పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా వీణనాదస్వర సంగీతం

విశాలాంధ్ర-ముత్తుకూరు : కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరిం చుకొని మండలంలోని బ్రహ్మదేవం లో ఉన్న శ్రీ కామాక్షి సమేత కైలాస నాగే శ్వర స్వామి ఆలయంలో శ్రీ కంఠం నాగలక్ష్మి చే వీణనాదస్వర కచేరి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు టిడిపి తిరుపతి పార్లమెంట్ గౌరవా ధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు, ఆలయ వంశ పారంపర్య పురోహితులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ తెలిపారు. సోమవారం కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం తెలిపారు. ఈ సందర్భంగా మాస శివరాత్రి ఏకాదశినీ పురస్కరించుకొని పల్లకి సేవ, ఏకాదశ రుద్రాభిషేకం, మహాన్యాస పూర్వక పంచామృత అభిషేకం, దేవి ఖడ్గమాల కార్యక్రమాలను చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. శ్రీకాంత్ నాగలక్ష్మి దేశంలోని పలు రాష్ట్రాలలో ఉచితంగా వీణ నాద స్వరకచేరీలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే పలుచోట్ల పలు సంస్థలు ఆమెను సన్మానించడం కూడా జరిగిందన్నారు. సాంస్కృతిక కలలు కనుమరుగవుతున్న సమయంలో భావితరాలకు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసేందుకై ఈ కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆమెను ఆమె భర్తను కొత్తపల్లి కుటుంబీకులు సన్మానించారు. ఈ వీణ నాదస్వర కచేరి కి భక్తులు పాల్గొన్నారు.

నల్లబాలెం గ్రామంలో భక్తిశ్రద్ధలతో మాతమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - పొదలకూరు : తాటిపర్తి పంచాయతీ పరిధిలోని నల్లపాలెం గ్రామంలోని అరుంధతీయవాడలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమ వారం భక్తిశ్రద్ధలతో మాతమ్మ తల్లి విగ్రహప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాతమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపి, అమ్మవారి కరుణ కటాక్షములు అందరిపైనా ఉండాలని ఆకాంక్షిం చారు. అర్చకులు అమ్మవారికి విశేష పూజలు జరిపి ఎమ్మెల్యే సోమిరెడ్డిని, నిర్వాహకులను ఆశీర్వదించారు.మాతమ్మ తల్లి శిలా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు నల్లబాలెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డికి పార్లపల్లి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల టిడిపి అధ్య క్షుడు తలచీరు మస్తాన్ బాబు,పీఏసీఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, గంటా మల్లికార్జున యాదవ్ మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బోగోలులో రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీలోని 1,3 సచివాలయాల పరిధిలోని రైతులకు సోమవారం నాగులవరం సహకార వ్యవసాయ పరపతి సం ఘం చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు యూరియా పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతులకు ప్రభుత్వం నుంచి అందించవలసిన అన్ని రాయితీలతో కూడిన సహాయ సహకారాలు సకాలంలోకావలిశాసనసభ్యుడుకావ్యక్రిష్ణారెడ్డిసహకారంతో అందించడం జరుగుతుందన్నారు. సోమవారం బోగోలు ఒకటవ సచివాలయానికి వచ్చిన 18 మెట్రిక్ టన్నుల యూరియాలో ఆరుగురు రైతులకు, మూడవ సచివాలయానికి వచ్చిన 18 మెట్రిక్ టన్నుల యూరియాలో నుండి 26 మందికి యూరియా సరఫరా చేసామన్నారు. మండలంలో అర్హత కలిగిన రైతులందరికీ సబ్సిడీపై యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పై కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకుడు గనిపినేని నాగరాజు, పోతల సీనయ్య తదితరులు ఉన్నారు.

రైల్వే కార్మికుల హక్కులకై నిరసన

విశాలాంధ్ర-బిట్రగుంట: ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్ పిలుపుమేరకు రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట శాఖ చైర్మన్ మద్ది బోయిన వెంకట శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం రైల్వే క్రూలాబీయింగ్ రన్నింగ్ స్టాఫ్ హక్కుల సాధనకై నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కేఎంఏ మీద ఇన్కమ్ టాక్స్ ఎత్తివేయాలని, వారాంతపు విశ్రాంతి 46 గంటలు ఇవ్వాలని, పెండింగ్ డిఏలు చెల్లించాలని తొమ్మిది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రైల్వే ఉన్నతాధికారులకు సమర్పించారు. పై కార్యక్రమంలో రైల్వే కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు వివిస్ బాబు, ఆఫీస్ బేరర్స్ బాబు, నరసయ్య, నవీన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్ వాటర్ తోడేయ్య రాదు

విశాలాంధ్ర-ముత్తుకూరు : అనుమతులు లేకుండా అక్రమంగా ప్రాజెక్టులు పరిశ్రమలు అవసరాలకు గ్రౌండ్ వాటర్ ను బోర్లు వేసి తోడేసి ట్యాంకర్ల ద్వారా తరలించడం నిలిపివేయాలని సామాజిక వేత్త చలివేంద్రం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఉన్నతాధి కారులకు తెలిపారు. మండలంలో ఉన్న కృష్ణపట్నం పోర్టు, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలకు అనుమతులు లేకుండా గ్రౌండ్ వాటర్ తీసుకెళ్లడం వల్ల గ్రౌండ్ వాటర్ పొల్యూషన్ కు గురవుతుందని అందువల్ల భావితరాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు అర్జీ పెట్టడం జరిగిందని వెంకటేశ్వర్లు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెల్లూరు ఆర్డీవో నాగ అనూష, పొల్యూషన్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, గ్రౌండ్ వాటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శోభన్ బాబు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద వెంకటేశ్వర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ తీసుకుని వెళ్లేందుకు గ్రౌండ్ వాటర్ కార్యదర్శి నుండి పరిశ్రమల యాజ మాన్యాలు అనుమతులు తీసుకొని ఉన్నాయని ఆయన దృష్టికి అధికారులు తీసుకుని రావడం జరిగింది. గ్రౌండ్ వాటర్ తీసుకుని వెళ్లే అధికారం ఉన్నతాధికారులకు లేదని జియాలజిస్టు, హైడ్రాల జిస్టు పరీక్షలు నిర్వహించాక స్థానిక తాసిల్దార్ కు నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఆ రిపోర్టును బట్టి స్థానిక తహసిల్దార్ గ్రౌండ్ వాటర్ మోటార్ల ద్వారా తోడేసి తీసుకొని వెళ్లేందుకు అనుమతించాల్సి ఉందని చట్టం చెబుతోందని కొన్ని జీవో కాపీ లను వారికి చూపించడం జరిగిందని ఆయన తెలిపారు.

వాస్తవానికి గ్రౌండ్ వాటర్ ను బోర్లు ద్వారా వేసుకొని వెళ్లడం వల్ల సముద్రపు జలాలు భూగర్భంలో గ్రామాల పరిధిలోకి తెచ్చుకుని వచ్చే అవకాశం ఉందని, అందువల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని భవిష్యత్తులో ప్రజలు ఇబ్బంది పడే ప్రమాదం ఉందని ఆయన వారి దృష్టికి తీసుకుని వచ్చారు. ఇప్పటికే కృష్ణపట్నం ముత్తుకూరు పరిసర ప్రాంతాలలో సముద్ర జలాల వలె ఉప్పునీరుగా మంచినీరు మారిపోయి ఉందని వారి దృష్టికి తీసుకుని వచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిశ్రమలు వారికి ఏర్పాటు చేసే సమయంలో కుదిరిన ఒప్పందాలు మేరకు ఓటర్ను ఎక్కడి నుంచి తీసుకుని వెళ్ళాలో అలా తీసుకొని వెళ్లాలని అందువల్ల భవిష్యత్తులో గ్రామాలు కాలుష్యం వారి నుండి బయట పడతాయని ఆయన తెలిపారు. గ్రౌండ్ వాటర్ తోడుకొని వెళ్లడం వల్ల కనీసం ఆయా పంచాయతీలకు పన్ను కూడా చెల్లించడం లేదని నీళ్లు తీసుకుని వెళ్లే పరిశ్రమలు స్థానికంగా పంచాయతీలకు పన్ను చెల్లించడం వల్ల పంచాయతీలు కూడా ఆర్థికంగా బలోపేతమై గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని ఆయన తెలిపారు.

కుష్ఠువ్యాధి సర్వే- అవగాహన

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : చుండి సచి వాలయం పరిధిలోని చుండి మరియు కాకర్లపాలెంలో సోమవారం స్పర్శ - కుష్టు వ్యాధి నివారణకు అవగాహన,సర్వేను ఏఎన్ ఎం లావణ్య, ఎం ఎల్ హెచ్ పీ తేరా శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుండి సచివాలయం పరిధిలో లెప్రసీ సర్వే ఈనెల 17నుండి 30వరకు నిర్వహిస్తామన్నారు. చర్మం పై మచ్చలు, గోధుమ రంగు మచ్చలు, ఎర్రటి మచ్చలు, తెల్లటి మచ్చలున్న, పీవర్ సర్వే దీర్ఘకాలిక సంబంధిత లక్షణాలు ఉన్నట్లయితే పరీక్షించి సంబంధిత సీనియర్ డాక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లావణ్య, ఎంఎల్ హెచ్ పీ తేరా శిరీష, ఆచాలు వరమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలు మంజూరు చేయాలని వినతి.. బిజెపి

విశాలాంధ్ర-కావలి : బీజేపీ ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కావలి ఆర్డీవో ఆర్డీవో కార్యాలయంలో ఏవో ఉరూజ్ ఇంచార్జ్ అధికారికి కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ ,ఐటిఐ కళాశాలలు మంజూరు చేయాలని, కావలి పాపిరెడ్డి చెరువు వద్ద నిర్మిస్తున్న సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ కావలి పట్టణంలో ప్రభుత్వ కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టలేక చదువులకు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ,మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టలేక చదు వుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని, పట్టణంలో వెంటనే ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, ఐటిఐ కళాశాలలు మంజూరు చేయాలని కోరారు. కావలి పాపిరెడ్డి చెరువు వద్ద సుమారు 29 కోట్లతో కేంద్ర ప్రభుత్వం అమృత నిధులతో నిర్మిస్తున్న సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్, కార్యదర్శి మట్టా మల్లికార్జున, శ్రీనిక్ కుమార్ జైన్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు మంగమూరు వెంకటరెడ్డి, వల్లపు తిరుపతయ్య, దేవాండ్ల రాకేష్, అన్నంగి రాము యాదవ్ పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షించిన చైర్పర్సన్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని మలి దేవి కాలువ పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఫైర్ స్టేషన్ భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ పనులను జిల్లా అగ్ని మాపక అధికారులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్చైర్మన్ ఎరటపల్లి శివ కుమార్రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీని వాసులు రెడ్డి,టిడిపి నేత మోర్ల మురళి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-కలువాయి : తోపుగుంట సచివాల యాన్ని ఎంపీడీఓ ఎ. శైలజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సమయ పాలన కచ్చితంగా పాటించాలని, ప్రజల ఫిర్యా దుల పట్ల పరిష్కరించే దిశగా వ్యవహరిం చాలన్నారు. సర్వేలను త్వరగా పూర్తి చేయాలని, గ్రామ పారిశుధ్యం పై దృష్టి పెట్టాలన్నారు.

వెళ్లిపోయిన పెంపుడు శునకం క్షేమంగా ఉండాలని పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-కావలి : క్రిస్టియన్ పేటలో నివాసముంటున్న సత్యనారాయణ - మద్దాలి చంద్రహాస, కుటుంబ సభ్యులు వారి ఇంట్లో గత 12 సంవత్సరాల నుండి ఉన్న శునకం ఉన్నట్టుండి కనిపించక పోవడంతో ఆ శునకం ఎక్కడ ఉన్నా క్షేమంగా ఉండాలని, క్షేమంగా ఇంటికి తిరిగి చేరుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ కావలి పట్టణం శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీ మరియు తుఫాన్ నగర్లోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దాత సత్యనారాయణ , సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి ఉన్న శునకం ఉన్నట్టుండి కనిపించక పోవడంతో కొన్ని రోజుల పాటు వస్తుందని ఎదురు చూసినా రాకపోవడంతో పెంపుడు శునకం క్షేమంగా ఇంటికి రావడం కోసం పేదలకు అన్నదానం చేసిన దాతలు సత్యనారాయణ - మద్దాలి చంద్రహాస దంపతు లకు,వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే వారి పెంపుడు శునకం ఎక్కడ ఉన్నా క్షేమంగా ఉండాలని, క్షేమంగా తిరిగి వారి ఇంటికి చేరుకోవారని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. మూగ జీవాలపై వారికున్న అభిమానానికి సంతోషంగా ఉందని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానం చేయడం మానుకోవాలి

విశాలాంధ్ర-కావలి :విజయ వాడలోని అంబేద్కర్ విగ్రహాన్ని అవమానం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి తెలిపారు. సోమవారం గ్రీవెన్స్డే సందర్భంగా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డిఓకి వినతి పత్రం అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ప్రభు త్వం రూ.500కోట్లతో స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నిర్మిస్తే ప్రస్తుత ప్రభుత్వం అందులో పనిచేస్తున్న 19మందిని సాంస్కృతిక శాఖ ద్వారా కాంట్రాక్ట్ పద్ధతిలో పార్శిశు ద్యాన్ని నిర్మూలించుటకు నియమిస్తే 19మందిని తొలగించి అంబేద్కర్ విగ్రహాన్ని గాలికి వదిలివేసారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ నుండి పాఠశాలలు 3,4, 5 తరగతులు తరలించడం లాంటి పథకాలను అమలు చేయడం మంచిదేనా అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పదిం చాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, ఎంఆర్పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, నరసింహరావు, మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, జిల్లా బహుజన సేన నాయకులు మస్తానయ్య, జెడ్డా వాసు, విద్యార్థి సంఘ నాయకులు జగదీష్, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

అడవిని తలపిస్తున్న కండలేరు మట్టికట్ట: మిడతల రమేష్

విశాలాంధ్ర - పొదలకూరు : తెలుగు గంగ ప్రాజెక్టులో అంతర్భాగమైన కండలేరు జలాశయం మట్టికట్ట అడవిని తలపిస్తోందని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆరోపించారు. కండలేరు డ్యామ్ మట్టి కట్టను సోమవారం ఆయన పొదలకూరు మండల బిజెపి నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కండలేరు డ్యాం నిర్వహణ పట్ల అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. డ్యాం మట్టికట్ట మెయింటినెన్స్ గాలికి వదిలేశారని ఆరోపించారు. కండలేరు మట్టికట్ట నిర్మాణం జరిగి 30 సంవత్సరాలు దాటిన నేపథ్యంలో మట్టి కట్టను వెడల్పు చేసి పటిష్ట పరచమని నిపుణుల కమిటీ సూచించిందన్నారు. ఇటువంటి జలాశయం నిర్మించాలంటే రూ.60 వేల కోట్లు అవసరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల బీజేపీ అధ్యక్షులు పూల ప్రశాంత్, బీజేపీ సీనియర్ నాయకులు చింత గింజల సుబ్రమణ్యం, రాచపూటి ధనుంజయ రావు, నరాల సుబ్బారెడ్డి, అక్కెం జనార్దన్ రెడ్డి, డబ్బుగుంట అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

చీటీ డబ్బులు కట్టలేదని వేధింపులు.... ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-కలువాయి : చీటీ పాట డబ్బులు కట్టలేదని ఇంటికి వెళ్లి కుటుం బ సభ్యులతో పాటు అందరిని అసభ్య కర పదజాలంతో తిడుతున్నాడని మన స్థాపానికి గురైన వ్యక్తి పురుగుల మందు తాగిన ఘటన కలువాయి మండలం వెంకటరెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వెంకటరెడ్డి పల్లి జంగాల కాలనీకి చెందిన తిరుపతి విక్రమ్ అదే గ్రామానికి చెందిన జాతీకర్తల చిట్టయ్య దగ్గర చీటీ పాట వేశాడు. ప్రతి నెల చిట్టి కట్టవలసిన పరిస్థితిలో ఏ పని దొరక్క డబ్బులు కట్టడం ఆలస్యమైన నేపథ్యంలో చిట్టీలు వేసిన జాతి కత్తుల చిట్టయ్య సురేష్ విక్రమ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల తో కలిపి అసభ్యకర పదజాలంతో తిడుతూ అందరికీ పురుగులు మందు పోసి చంపేస్తానని బెదిరించిన నేపథ్యంలో మనస్థాపానికి గురైన విక్రమ్ కలువాయమ్మా తల్లి గుడి వద్ద పురుగులు మందు తాగి ఆత్మహత్యయత్నం కు పాల్పడ్డాడు. ఆత్మహత్యానికి పాల్పడ్డ విక్రం పురుగుల మందు తాగి అనంతరం కలువాయి పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశాడు. వెంటనే పోలీసులు, స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇటీవల అనది కారికంగా చిట్టీలు పేర్లతో కాల్ మనీ నాగులు సైతం వేధింపులు గురి చేస్తున్న నేపథ్యంలో కొందరు మనస్థాపానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడు తున్నారు. అధికారులు స్పందించి అనధికారికంగా చిట్టీలు, అధిక వడ్డీ దారుల వేధింపులకు ప్రతిరోజు ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉంది.